BHARATH SAMACHAR DIGITAL

10, అక్టోబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

ఎంబీబీఎస్ సీట్లు సాధించిన వారిని సన్మానించిన సీపీ



భారత్ సమాచార్.నెట్, వరంగల్: విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా పిల్లల చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని, ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. ఎంబీబీఎస్ ప్రథమ విడత కౌన్సిలింగ్‌లో సీట్లు సాధించిన పోలీస్ పిల్లలను ఆయన ఘనంగా సత్కరించారు.

సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా కుమారై తాన్య సభ (గాంధీ మెడికల్ కళాశాల), హోంగార్డుల పిల్లలైన ముప్పా చందు (మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల), భవాని (ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల) సీట్లు సాధించారు. వారి కృషిని, తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ షేక్ సలీమా, ఇతర అధికారులు, హోంగార్డ్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని కథనాలు

> ‘ప్రజలతో మర్యాద తప్పనిసరి’: సీపీ సన్ ప్రీత్ సింగ్

© 2025 Bharath Samachar